క్లుప్తంగా

30న రక్తదాన శిబిరం

కొండమల్లేపల్లి : తలసేమియా బాధితుల కొరకు ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్(ఏఐఎస్ఎస్) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎస్ అధ్యక్షుడు రమావత్ సేవానాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీల నియామకం

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీని నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా గాయం ఉపేందర్‌రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని కాల్వపల్లికి చెందిన తలకొప్పుల సైదులు, దామరచర్ల బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాదిల శ్రీనివాస్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాకునూరి బసవయ్య, వేములపల్లి మండల అధ్యక్షుడిగా మాలి కాంతారెడ్డి, మాడ్గులపల్లి మండల అధ్యక్షుడిగా గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, దామరచర్ల మండల అధ్యక్షుడిగా గాజుల శ్రీనివాస్, అడవిదేవులపల్లి మండల అధ్యక్షుడిగా రమావత్ బాలునాయక్‌లను నియమించినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

డిండి : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలో గురువారం ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి మసీదలో ముస్లిం సోదరులు జాగారం చేశారు. మండల కేంద్రంలోని హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే జాతీయ రోడ్డు పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖానా వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీ అధ్యక్షుడు రషీద్, యూత్ అధ్యక్షుడు ఖయ్యూం, ఎం.ఏ.ఖాదర్, ఖలీం,ఉమర్,నజీర్, నీరంజన్, నసీర్, పీర్‌మహ్మద్, జహంగీర్‌బాబా, చాంద్‌పాషా , ఆవేజు, జావీద్,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

హలియా : అభ్యుదయ కవి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలను పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ ఆధ్వర్యంలో గురువారం అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జెర్రిపోతుల లక్ష్మి, ధారావత్ సోని, మంగమ్మ, పబ్బతి ఆంజనేయ స్వామి యూత్ సభ్యులు మేగావత్ రాంచందర్ నాయక్, ధరావత్ జగన్‌నాయక్, కొండ శ్రీకాంత్, సతీష్, అంజినాయక్, తరుణ్, అరవింద్, విష్ణు, రాకేష్, నాగశంకర్, బిక్షనాయక్, చరణ్, అనిల్, హరికుమార్ తదితరులు ఉన్నారు.

4న మిర్యాలగూడలో మెగా జాబ్ మేళా

మిర్యాలగూడ : అక్టోబర్ 4న పట్టణంలోని నందిపాడ్ టీఎస్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ద్వారా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జాబ్ మేళాలలో మొత్తం 21 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని మిర్యాలగూడ నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, సీనియర్ నాయకులు నాగార్జునచారి, ఖాజా మోహినుద్దీన్, నాగేశ్వర్‌రావు, సైదులు, ఎండీ.షోయబ్, శ్రీకాంత్‌చారి పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులు అందజేత

మిర్యాలగూడ : హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 29 నుంచి నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ అండర్-11 బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే జట్టు సభ్యులకు గురువారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ టీ షర్టులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.నవీన్, వైస్ ప్రెసిడెంట్ సికిందర్ రెడ్డి, జిల్లా కోచ్ రామకృష్ణ ఉన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలో శుక్రవారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రైతు బంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కొండమల్లేపల్లి పాలశీతలీకరణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సమావేశం అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నేనావత్ రాంబాబునాయక్‌ను సన్మానించారు.

వేములవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం

- తీరనున్న ధన్‌సింగ్‌తండావాసుల కష్టాలు
- బ్రిడ్జి, రిటర్నింగ్‌వాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భగత్ శంకుస్థాపన
- గతంలో వాగులో పడి ఐదుగురు చిన్నారులు మృతి



వాగును పరిశీలిస్తున్న ఎస్ఈ, నాయకుల (ఫైల్)



బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండంలోని ధన్‌సింగ్ తండా వాసుల కష్టాలు తీరనున్నాయి. వేముల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు


ప్రతిపాదనలకే పరిమితమా!

రూ.1.20కోట్లు మంజూరు చేయడంతో గురువారం స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ బ్రిడ్జి, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో ఆ తండా వాసుల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పాలకుల నిర్లక్ష్యంతో..

వాగు పక్కనే ప్రభుత్వ ప్రాఠశాల ఉండటంతో చిన్నారులు ఆడుకుంటూ అందులోకి వెళ్లి ఇప్పటి వరకు ఐదుగురు చిన్నారులు మునిగిపోయి మరణించారు. చిన్నారులను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్న పరిస్థితి. వర్షాకాలంలో పొలాల్లోని జాలు నీళ్లు కూడా తొడవ్వడంతో వాగు ఉధృతంగా ప్రవహించేది. రైతులు పంట పొలాలకు వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి ఉండేది. 1993లో వాగు ఉధృతికి తండా సగభాగం నీటము నిగింది. ఇదిలా ఉంటే ప్రతీ ఎన్నికల్లో నాయకులు వాగు ప్రస్తావన తీసుకొస్తూ బ్రిడ్జిని నిర్మిస్తామని చెప్పి ఆతరువాత సమస్యను పట్టించుకునే నాథుడే లేడు. తండావాసులు ఓట్లు వేస్తూనే ఉన్నారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. అయితే 2018లో గ్రామస్తులు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. అప్పుడు స్పందించిన మంత్రి ట్రైబల్ వెల్ఫేర్ ఎస్ఈని పంపించి వాగు పరిస్థితిని అంచనా వేసి వాగు, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి రూ.2.70కోట్ల ఖర్చు అవుతుందని ప్రభుత్వానికి నివేదిక అందించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారంలేదు.

ఉపఎన్నిక హామీ అమలు

2021 సంవత్సరంలో జరిగిన నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేస్తామని నాడు అధికార పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా ఎమ్మెల్యే నోముల భగత్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం రూ. 1.20కోట్లు మంజూరు చేస్తూ ఇటీవల నిధులు మంజూరు చేసింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకస్థాపన చేశారు. దశాబ్దాల కాలంగా పడుతున్న ఇబ్బందులు తొలగిపోనున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

'సాక్షి' వరుస కథనాలు

వేములవాగు సమస్య పాలకులు, అధికారులకు అద్దంపట్టేలా సాక్షి దినపత్రి వరుస కథనాలను ప్రచురించింది. సంవత్సరం వ్యవధిలోనే పలు కథనాలను ప్రచురించడంతో సాక్షి కథనాలు నాయకుల దృష్టికి వెళ్లాయి. స్పందించిన ప్రజాప్రతినిధులు నిధులు విడుదల చేయించడంతో నేడు సమస్య పరిష్కారం కానుంది. దీంతో గ్రామస్తులు సాక్షి దిన పత్రికకు కతజ్ఞతలు తెలిపారు.

ఐదేళ్ల కొడుకును పోగొట్టుకున్నా



ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనంతోనే నా ఐదు సంవత్సరాల కుమారుడిని వాగు మింగేసింది. వాగు ఊరి మధ్యలో, పాఠశాలకు ఆనుకొని ఉండటంతో చిన్నారులు ఆటలాడేందుకు వాగువద్దకు వెళ్లి ఐదుగురు పిల్లలు చనిపోయారు. ప్రభుత్వం ఇప్పటికైె స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నందుకు సంతోషంగా ఉంది.

– నునావత్ మంగ్యా, ధన్‌సింగ్‌తండా

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



దశాబ్దాల కాలంగా మా తండా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇక నుంచి తొలగిపోనున్నాయి. సమస్యను పరిష్కరించడం కోసం కషి చేసిన ఎమ్మెల్యే భగత్‌కు కృతజ్ఞతలు. బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా త్వరగా పూర్తి చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలి.

– మెగావత్ భాస్కర్

బీఎస్పీ బలోపేతానికి కృషిచేయాలి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ పంబాల అనిల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వూదరి సైదులు అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అక్టోబర్ 15న హాలియా పట్టణంలో జరగబోయే బహుజన సింహగర్జన సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రమేష్ రాథోడ్ నాయక్, నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా కుక్కమూడి ముత్యాలుకు నియామకపు పత్రాలను అందజేశారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్లు పోకల ఎలిజబెత్, గోసుకొండ కవిత,



హాలియా : నియామక పత్రాలను అందజేస్తున్న బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ అనిల్‌కుమార్

జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్షీరాం, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, కోశాధికారి రేపాక నరసింహ, అనుముల మండల అధ్యక్షుడు జిల్లా మధు, నాయకులు నగేష్ నాయక్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అనంత పద్మనాభ వ్రతం



అనంత పద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తున్న భక్తులు



ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మాడుగులపల్లి : అనంత చతుర్ధశిని పురస్కరించుకొని మండలంలోని కన్నెకల్లు గ్రామంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో గురువారం పద్మనాభ చతుర్థి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, యయునానది పూజ, అనంత స్వామి ఆహ్వాన పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 150 మంది దంపతులు ఆలయ ఆవరణలో కోటి ఒత్తులతో దీపాలు వెలిగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, కొలనుపాక రాంభూపాల్‌రావు, వాసుదేవరావు, లక్ష్మీనరసింహ భరద్వాజ్, కొలనుపాక వెంకట రమణారావు, వెంకట రమణారావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



అడవిదేవులపల్లి : సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

అడవిదేవులపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరింది. ఈ సమ్మెకు సీఐటీయూ, సీపీఎం మద్దతు ప్రకటించింది. ఈ సమ్మెను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్, మంగారెడ్డి, రవినాయక్, సైదులు, శ్రవణ్, సైదా, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తమ సమస్యల పరిష్కారం కోసం ఆశాలు దామరచర్లలో చేపట్టిన సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ద్దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.మహేశ్వరి, ఇందిరా, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మారుమూల గ్రామాల్లో అహర్నిషలు పనిచేస్తున్న ఆశావర్కర్లకు శ్రమకు తగిన వేతనాన్ని ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. గురువారం ఆశావర్కర్లు చెవులలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు వెంకటమ్మ, సత్తమ్మ, సత్యవతి, నారాయణమ్మ, మంగమ్మ, నాగమణి, ప్రేమలత, ఉమ, రమణ తదితరులు పాల్గొన్నారు. ఆశాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

వేములపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమ్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరుకోగా ఆయన వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధు, రవీందర్‌రెడ్డి, శ్రీను, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెప్పేది 24 గంటలు.. ఇచ్చేది 12 గంటలే

గుర్రంపోడు : ప్రభుత్వం రోజుకు 24గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతూ రైతులకు 12 గంటలు కూడా నిరంతర కరెంటు ఇవ్వడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం కొప్పోలు గ్రామానికి వచ్చిన జైవీర్ రెడ్డికి తమకు కరెంటు సక్రమంగా రాక పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సబ్‌స్టేషన్‌కు వెళ్లి కరెంటు ఎన్ని గంటలు ఇస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించి, లాగ్ బుక్‌ను పరిశీలించి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, నగేష్, శంకర్, నాగరాజు తదితరులు ఉన్నారు.



లాగ్‌బుక్‌ను పరిశీలిస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర : రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ.13.71 కోట్ల అభివృద్ధి పనులను ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిలతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండలంలోని పొట్టిచెల్మ నుంచి చలకుర్తి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు రూ.2.10 కోట్లు, కొత్తలూరు నుంచి యాచారం వరకు రూ.3.50 కోట్లు, వెల్మగూడెం నుంచి గర్నెకుంట వరకు రూ.4.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, మండలంలోని చిన్నగూడెం నుంచి యాచారం రోడ్డుపై శిలేటి వాగుపై రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వంతెన పనులకు, సీమానాయక్‌తండాలో రూ.20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, మండల కేంద్రంలో రూ.49.72 లక్షలతో మిషన్ భగీరథ అంతర్గత పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని చిన్నగూడెం గ్రామంలోమన ఊరు–మన బడి పథకం కింద మౌలిక వసతుల కల్పనకు రూ.15.45 లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్స్ అండ్ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి, నాయకులు గజ్జెల లింగారెడ్డి, కురాకుల అంతయ్య, జటావత్ రవినాయక్, ఎస్‌కే బషీర్, మెండె సైదులు, బోయ నరేందర్‌రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, ధర్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, హైమద్‌అలీ, మాధవి, రామలింగయ్య, సర్పంచ్‌లు కూన్‌రెడ్డి మల్లారెడ్డి, రావుల శ్రీను, హాలియమ్మ, నాజీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

గుర్రంపోడు : బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలో ఎరడ్లగూడెం–మొసంగి, మొసంగి – కొత్తలాపురం, బ్రాహ్మణ గూడెం నుంచి జిన్నాయిచింత , వట్టికోడు నుంచి పోచంపల్లి రోడ్డు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పాల్వాయిలో శ్మశానవాటిక, రైతు వేదిక, సీసీ రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్ర నాయక్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, నాయకులు రవి, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, పృథ్వీరాజు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఎల్‌పోర్ కాలువ రోడ్డు, ధన్‌సింగ్‌తండాలో వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులతో పాటు పిల్లిగుండ్లతండా, జాల్‌తండా, మూలతండా, ఎర్రచెరువు తండాల్లో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.35ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని పాలించిన నాయకులు చేయలేని పనులను రెండున్నారేళ్ల కాల వ్యవధిలోనే చేసి చూపించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నాగయ్య, ఎంఈఓ రాము, నాయకులు బాబురావు నాయక్, వెంకట్‌రెడ్డి, లక్ష్మమ్మ, ముత్తయ్య, తిరుమల్, అంజిరెడ్డి, కోటిరెడ్డి, స్వామి నాయక్, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

హాలియా : త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అలుగుబెల్లి ఉపేందర్, మన్నూరి సైదులు, జంపాల శ్రీను, రాంబాబు, యల్లయ్యతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ, నాగరాజు, కిషన్ రెడ్డి, మట్టయ్య, నర్సిరెడ్డి, రాజు, పాల్గొన్నారు.



గుర్రంపోడు : పోచంపల్లిలో బీటీ రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భగత్



హాలియా : బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల అభివృద్ధి

చందంపేట : సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం నేరెడుగొమ్ము మండల కేంద్రం నుంచి ఊరబాయితండా వరకు రూ.3.15కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.3.20కోట్లతో పెద్దమునిగల్ గ్రామంలో చేపడుతున్న పనులకు, వివిధ తండాలలో బీటీ రోడ్డు పనులకు, గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్, మోసంగడ్డతండా, పైమూలవాగుతండా, కలకొండతండా గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు అంతకుముందు బచ్చాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ బాలునాయక్, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, తిరుపతయ్య, పీఏసీఎస్ చైర్మన్‌ముక్కమల బాలయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

త్రిపురారం : ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకుంటు గ్రామాభివృద్ధి కృషి చేస్తున్నామని త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బ్రహ్మంగారి గుడి నుంచి త్రిపురారం చెరువు బ్రిడ్జి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.

శోభాయాత్రలో దాడికి పాల్పడిన ఏడుగురిపై కేసు

డిండి: మండల పరిధిలోని ఎర్రారం గ్రామంలో బుధవారం నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో ఒక వర్గంపై మరో వర్గం దాడి చేసిన ఘటనలో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదులు గురువారం తెలిపారు. సీమర్ల చినఇద్దయ్యతో పాటు మరో ఆరుగురిపై కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు అర్ధరహితం

దేవరకొండ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, సమ్మె చేస్తున్న సంఘాలపై ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అంగన్‌వాడీల సమ్మె 18వ రోజుకు చేరింది. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం నుండి డిండి చౌరస్తా వరకు అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామస్వామి, వెంకట్రాములు, మల్లయ్య, రాధిక, మమత, జయమ్మ, పాల్గొన్నారు.

గణేశ్ విగ్రహానికి వినతి

మిర్యాలగూడ టౌన్ : న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 18రోజులుగా సమ్మె చేస్తున్నామని, గణపయ్యా..మీరైనా కరుణించవయ్యా అంటూ గురువారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంద పార్వతి ఆధ్వర్యంలో గణపయ్య విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూడాలంటూ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి గణపయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రామాజంమ్మ, రజిత, జి. లక్ష్మి, వెంకన్న, లక్ష్మి తదితరులున్నారు.



మిర్యాలగూడటౌన్ : గణేశ్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

భగత్‌సింగ్‌కు నివాళి

షాహిద్ భగత్ సింగ్ జయంతిని వివిధ విద్యార్థి, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భగత్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



దేవరకొండ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు



మిర్యాలగూడ అర్బన్ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



మిర్యాలగూడ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎస్‌యూఐ నాయకులు

కొనసాగుతున్న వినాయక నిమజ్జనాలు

హలియా : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువుదీరిన వినాయకుడికి ప్రత్యేక పూజలు, నిమజ్జనాలు గురువారం ముమ్మరంగా కొనసాగాయి. ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అనుముల మండలంలోని పంగవానికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అదే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి హాలియా పట్టణంలోని 3వ వార్డులో ఏర్పాటు చేసిన మండపం వద్ద స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జనాలు ఘనంగా కొనసాగాయి.

మాడుగులపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు గురువారం కొనసాగాయి. మండపాల్లో కొలువుదీరిన గణనాథులను ఉత్సవ కమిటీలు, యువత డప్పుచప్పులు, నృత్యాలు, కోలాటాల కోలాహలం నడుమ చెరువులు, కుంటల వద్దకు నిమజ్జనానికి తరలించారు.

భక్తులకు అన్నదానం

వేములపల్లి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద టీపీసీసీ రాష్ట్ర నాయకుడు కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో చేపట్టిన అన్నదానాన్ని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, నాయకులుమధు, రాములుయాదవ్, శ్రీనివాస్, గిరి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో మహా అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్‌లో గురువారం గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పారిశ్రామిక వేత్త వింజం శ్రీధర్, వన్‌టౌన్ సీఐ రాఘవేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, ఎస్ఐ శ్రీనునాయక్ , కుర్ర చైతన్యలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూలజను నిర్వహించి అన్నదాన కార్యమ్రంలో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సందేశీ ఆంజనేయరాజు, లింగయ్య, దుర్గాచారి, చలమరాజు, చింటూ, శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్, భాను, వేణు పాల్గొన్నారు.

రూ.3,03,000 పలికిన లడ్డూ ప్రసాదం

మిర్యాలగూడ: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద గురువారం నిర్వాహకులు లడ్డూ వేలం నిర్వహించగా.. దాసరాజు దుర్గాప్రసాద్, రాధిక దంపతులు రూ.3,03,000కు లడ్డూను దక్కించుకున్నారు. అదే విధంగా కటకం నాగరాజు, అనిత దంపతులు స్వామివారి పట్టువస్త్రాలను రూ.32,116కు, తెడ్ల జవహర్‌బాబు గెలుచుకున్నారు.

రూ. 70.116 పలికిన లడ్డూ ధర

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌జైలు రోడ్డు విద్యానగర్‌లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి గణపతి లడ్డూ వేలం పాటలో గుగులోతు నాగరాజు –లలిత దంపతులు రూ.70, 116లకు కైవసం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చిరుమర్తిలో వినాయక శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు



మిర్యాలగూడ : వేలంలో గెలుచుకున్న లడ్డూ ప్రసాదంతో దుర్గాప్రసాద్, రాధిక దంపతులు